# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023
NIZAMABAD
పేజీలు : 12
PAGES




బాన్సువాడలో ముస్తాబవుతున్న సభా వేదిక

# నేడే కేసీఆర్ రణభేరి



బాన్సువాడలో సభా స్థలి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

## భారీ ఏర్పాట్లు చేసిన గులాబీ పార్టీ

**బీఆర్ఎస్ అధినేత,** ముఖ్యమంత్రి కేసీఆర్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో సోమవారం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడ, జుక్కల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభల్లో ప్రసంగించనున్నారు. మొదట జుక్కల్ చౌరస్తాలో జాతీయ రహదారికి ఆనుకున్న ఉన్న ప్రైవేటు స్థలంలో ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని అటు నుంచి బాన్సువాడ పట్టణంలోని వీక్లి మార్కెట్ మైదానంలో నిర్వహించే సభకు హాజరుకానున్నారు. ఇప్పటికే స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే సీఎం రాక సందర్భంగా పటిష్ట ఏర్పాట్లను చేశారు. భారీగా తరలి వచ్చే జనానికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న తమ అభిమాన నేతను చూసేందుకు ప్రజలు సైతం స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జుక్కల్, బాన్సువాడ సభలతోనే ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తుండగా.. కామారెడ్డి నుంచి గులాబీ బాస్ పోటీ చేస్తుండడం ప్రాధాన్యతను సంతరించుకున్నది.

–నిజామాబాద్, అక్టోబర్ 29
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 3లో

- ప్రజా ఆశీర్వాద సభలకు సర్వం సిద్ధం
- ఒకే రోజు కామారెడ్డి జిల్లాలో రెండు సభలు
- ఎన్నికల ప్రచారం నిర్వహించనున్న కేసీఆర్
- గులాబీ సభకు భారీగా తరలి రానున్న ప్రజానీకం
- ప్రతిపక్ష పార్టీల్లో మొదలైన గుబులు



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

## కాంగ్రెస్ రైతు, ప్రజావ్యతిరేకి

- బీఆర్ఎస్ సైనికులు గడపగడపకూ వెళ్లి ఓటు అడగాలి
- భీమ్‌గల్, కమ్మర్‌పల్లి మండలాల కార్యకర్తల సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

-మధ్య పేజీల్లో..



పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

## నా జీవితం పేదలకు అంకితం..

- బీజేపీ దేశాన్ని మోసం చేసే పార్టీ
- బీసీబంధులో పద్మశాలీ కులాన్ని చేర్చేందుకు కృషి చేస్తా..
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

-మధ్య పేజీల్లో..



## బీఆర్ఎస్ ఫుల్ జోష్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా సమక్షంలో 200మంది బెంగాలీ స్వర్ణకారులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

- 2లో..



ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

## పదేండ్ల శ్రమను గుర్తించి మళ్లీ దీవించండి..

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అధోగతే..
- తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష
- ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి

-మధ్య పేజీల్లో..